

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 04-05-2026 | పేజీలు :08

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**కోదాడ, మే 03 (విజన్ ఆంధ్ర):**



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి అలవాటులను అలవర్చుకోవాలని పట్టణ సీఐ కె శివశంకర్ అన్నారు కోదాడ పట్టణ బాలల ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత వాలిబాల్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించి యువకులతో క్రీడాకారులతో మాట్లాడారు గ్రౌండ్ ని నమ్ముకున్న వారు ఎప్పుడు చెడిపోరని మంచి అలవాటుకు దగ్గరగా ఉంటారని మీరందరూ ప్రతి రోజు క్రీడ కోసం సాధన చేయటం అభినందనీయమని అన్నారు అదేవిధంగా ప్రతి రోజు క్రీడాకారులకుపౌష్టిక ఆహారాన్ని అందిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ సిపిఐ నాయకులు భద్రం భద్రారెడ్డిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్ర మం లో కోచులు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. మామిడి రైతులకు తీవ్ర నష్టం

### గాలులకు నేల రాలిపోయిన మామిడికాయలు
### ఐకెపి కేంద్రాల్లో తడిసిన ధాన్యం
### ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల పాట్లు
### నెలకు ఒరిగిన మామిడి చెట్లు

**తుంగతుర్తి, మే 3 (విజన్ ఆంధ్ర)**

గాలిదుమారంతో కూడిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. చేతికొచ్చిన మామిడి కాయలు నేలరాలగా.. ఐకెపి కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం నీటి పాలవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది .తుంగతుర్తి మండలంలో గాలుల ప్రభావంతో చెట్లపై ఉన్న మామిడి కాయలు రాలిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు .పెట్టుబడి కూడా రాదేమోనని దిగులు చెందుతున్నారు. ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లు పడ్డారు. టార్పాలిన్లు కప్పి ధాన్యాన్ని కాపాడుకున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సుమారు 20 నిమిషాలు పాటు కురిసిన వర్షంతో రోడ్లపై నీళ్లు ప్రవహించాయి.

**నేలరాలిన మామిడి..**

తుంగతుర్తి మండలం లో పలు ప్రాంతాల్లో ఆదివారం కురిసిన వర్షానికి తీవ్ర పంట నష్టం జరిగింది.. గాలివానతో తూర్పుగూడెం గ్రామంలో మామిడి తోటలో కాయలు నెలరాలడంతో రైతులు నష్టపోయారు.



గుండగాని మల్లయ్య కు చెందిన నాలుగు ఎకరాల మామిడి తోటలో కాయలు రాలిపోవడంతో సుమారు రూ. మూడు లక్షలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు గుండగాని మల్లయ్య( వాపోయారు.

## ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, మే 3 విజన్ ఆంధ్ర:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు దౌలాగణేష్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమంలో మాట్లా డుతూ.... దేశంలో మూడు కోట్లకు పైగా అత్యధిక సభ్యత్వాలు కలిగిన కార్మిక సంఘం ఐఎన్టీయూసీ అని సంఘటిత అసంఘటిత కార్మికులకు ఎంతో దోహదపడుతూ కార్మికుల శ్రేయస్సుకై అనుక్షణం పనిచేస్తూ ఎన్నో కార్మిక హక్కులను చట్టాలను సాధించింది. భారతదేశంలో అత్యంత ప్రముఖ సంఘాలలో ముఖ్యమైనది అంతర్జాతీయ కార్మిక సంఘాలతో అను బంధంతో ఉంటూ భారత కార్మిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచింది అని నిరంతరం కార్మికుల శ్రేయస్సుకై పోరాడుతున్నటువంటి ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి, టిపిసిసి లేబర్ సెల్ చైర్మన్ ఆర్ ప్రకాష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి,సేవలను కొనియాడరూ. అనంతరం జండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూలమోని శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్బర్ అలీ, ఐఎన్టియుసి వివిధ గ్రామ శాఖ అధ్య క్షులు దుర్గంగాలయ, సిరిపంగి దశరథ,కురువతీ శ్రవణ్, జక్కల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి స్వామి గౌడ్, కట్ట విగ్నేష్,బద్దుల యాదగిరి, వెంకటేష్ గుప్తా, కట్ట మల్లేష్, ఉప్పరగొనిబుగ్గయ్య పాల్గొన్నారు.

## వేస్ట్ మెటీరియల్ తో క్రియేటివిటీస్ చేయడం అభినందనీయం

**కోదాడ,మే 03(విజన్ ఆంధ్ర):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడలో ఆర్ఎస్వి ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తమ్మర బండపాలెం మొదటి అంగన్వాడి సెంటర్ టీచర్ వెంకటరమణ వేస్ట్ మెటీరియల్ తో తయారు చేసిన బొమ్మలను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పర్యవేక్షించి టీచర్ ను ఎలా తయారు చేశారు అని వివరాలు అడిగి తెలుసుకుని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకి చిన్ననాటి నుండే వేస్ట్ మెటీరియల్ మెటీరియల్ నుంచి ఏవైతే తయారు చేయగలుగుతారు అవి పిల్లలకు నేర్పించాలని తెలిపారు.

## రావులపల్లిలో పేదల దాహానికి పరిష్కారం

### ఐదు రూపాయలకే శుద్ధజలాలు, గుడి అభివృద్ధికి ఆదాయం

**తుంగతుర్తి మే 3( విజన్ ఆంధ్ర):**

తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలో సేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా ఒక ఆదర్శప్రాయ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ లలిత భవాని శంకర జల నిలయం వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల దాహాన్ని తీర్చేందుకు, ముఖ్యంగా పేదలకు అందుబాటులో శుద్ధమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో తక్కువ ధరకు నీటిని అందించే వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.గ్రామంలో త్రాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని కేవలం ఐదు రూపాయలకే ఖ్యాను (క్యాన్) వాటర్ అందించే విధంగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం విశేషం. దీని ద్వారా గ్రామంలోని పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం కలగనుంది. ప్రజలు ఆరోగ్యకరమైన నీటిని సులభంగా పొందగలిగే పరి స్థితి ఏర్పడింది.ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి డాక్టర్ వందనపు అచ్చితం దాతగా నిలిచారు. కేతిరెడ్డి గోపాల్ రెడ్డి తండ్రి కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి స్మారకార్థంగా షెడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది ప్లాంట్ నిర్మాణ పనులను దారం రామ నరసయ్య కుమారులు సమర్థంగా పూర్తి చేసి గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు.ఈ ప్లాంట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామంలోని గుడి అభివృద్ధి, నిర్వహణ మరియు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా శు ద్ధజలాలను సరఫరా చేయనున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ నిర్ణయం విద్యార్థుల ఆరోగ్యానికి దోహదపడే మంచి చర్యగా గ్రామస్థులు



అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి హాజరై ప్లాంట్‌ను ప్రారంభించారు. సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, ఉప సర్పంచ్ అజిత ప్రసాద్, మాజీ సర్పంచ్ రచ్చ బాలాజీ, దారం సోమయ్య, రిటైర్డ్ టీచర్లు జోగునూరి సుందర్రావు, జోగునూరి రాజు, మాజీ ఉప సర్పంచ్ పబ్బతి స్వామి పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు పత్తి శోభ, వినయ్ సాగర్, చిలుకూరు సునీత, సుధాకర్, కొమ్ము ప్రవీణ్, చింతకుంట్ల సైదులు,చింతకుంట్ల అనూష, సురేష్, పబ్బతి సైదమ్మ, చింతకుంట్ల సురేష్, కొమ్మెనబోయిన శ్రీనివాస్, ఇడుమాల సాయి, కసరబోయిన లిం గయ్య, కసరబోయిన అనిల్, పోతులూరి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు గ్రామ అభివృద్ధికి ప్రజలు ఐక్యంగా పనిచేయాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్త రించాలని ఆకాంక్షించారు. మొత్తంగా రావులపల్లి గ్రామంలో ప్రారంబ మైన ఈ వాటర్ ప్లాంట్ పేదల దాహాన్ని తీర్చడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక బాధ్యతను చాటిచెప్పే నమూనాగా నిలిచింది.

## అంజనపల్లి జానయ్య విగ్రహావిష్కరణ

**పెన్‌పహాడ్, మే 3 ( విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీటీసీ అంజనపల్లి పిచ్చమ్మ భర్త, దివంగత అంజనపల్లి జానయ్య విగ్రహావిష్కరణ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసి, కుటుంబ సభ్యుల సమక్షంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. రిబ్బన్ కట్ చేసిన అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జానయ్య జ్ఞాపకార్థం ఆయన కుమార్తెలు భక్తిశ్రద్ధలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో ఆయన అందించిన గుర్తులు ఎప్పటికీ నిలిచిపోతాయని కొనియాడారు. తండ్రిపై ఉన్న ప్రేమతో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కుమార్తెలు, అల్లుళ్లు నాగమ్మ- వెంకటేశ్వర్లు, సూర్యకాంత-పాపయ్య, చంద్రకళ-కాశయ్య, సుశీల-శ్రీను, జ్యోతి-జయరాజ్, శైలజ-రవి కిషోర్, ఉపేంద్ర-సుందర్ రావు, సునీత-సురేష్‌లతో పాటు మనవలు, మనవ రాళ్లూర్యక్రమంలో పాల్గొని తమ జ్ఞాపకాలను నెమరవేసు కున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాము, పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగా కృష్ణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు , చెడపొంగు రోజాన కరుణాకర్ పాల్గొన్నారు.

## కనగల్ మాజీ జడ్పీటీసీ పై దుష్ప్రచారం

### బీసీల మీద బురద జల్లే ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**దామరచర్ల : మే :3 ( విజన్ ఆంధ్ర ):**



రాజకీయంగా బీసీల ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంతమంది బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దామరచర్ల లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బీసీ నాయకత్వం ఎదుగుతుంటే ఓర్వలేని కొందరు స్వార్థపరులు, పెత్తందార్లు కావాలనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. బీసీ నాయకుడు అంటే అవినీతిపరుడు అనే ముద్ర వేసే కుట్ర జరుగుతోందన్నారు. పేదల కోసం, బడుగు బల హీన వర్గాల కోసం పనిచేసే బీసీ నాయకులను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు .కనగల్ మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ లాంటి నిజాయితీ నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుని ఎదుగుదలనీ చూసి ఓర్వలేక అవినీతి ఆరోపణలు చేస్తూ శునకానందం పొందుతున్నారని అన్నారు. ఇది ఒక్క శ్రీనివాస్‌గౌడ్ పైనే కాదు, రాష్ట్రంలోని ప్రతి బీసీ నాయకుడిపైన,ఆత్మగౌరవంపైన జరిగిన దాడిఅని బీసీల మీద లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదనీ అన్నారు.

## గాలి వాన బీభత్సం

**దామరచర్ల, మే 3 ( విజన్ ఆంధ్ర )**



దామరచర్ల మండలం లో గాలితో కూడిన వర్షం కురవడం తో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. దామరచర్ల గ్రామంలో గాలి వాన కారణం గా పలు ఇల్లులు దెబ్బతిన్నాయి. కొన్ని ఇళ్ళ రేకులు లేచిపోయ్యాయి. ఇళ్ల లోని సామగ్రి తడిచిపోయ్యాయి. చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి .దీనితో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. దీనితో కరెంట్ సరఫరా పూర్తిగా నిలిచిపో యింది. దీనితో ప్రజలు అంధకారంలో గడపాల్సినపరిస్థితులు నెలకొన్నాయి.

## ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**బీబీనగర్, మే 3 (విజన్ ఆంధ్ర):**



రహీంఖాన్ గూడ గ్రామంలోరాక్ కింగ్స్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నడివాడ కిరణ్ కుమార్ అధ్యక్షులు పంజాల వంశీ గౌడ్ కార్యవర్గ సభ్యులు మంచాల నాగేష్ పబ్బాల కృష్ణ గంగాధరి ఉపేందర్ ముదిరాజ్ మునుకుంట్ల హరీష్ గౌడ్ రాపాక హరీష్ యాదవ్ బెజవాడ సాయి కుమార్ మంచాల రాఘవేందర్ ప్రసాద్ పంద్యాల అజయ్ కుమార్ గౌడ్ గడ్డం లక్ష్మీప్రసాద్ తలారి లక్ష్మణ్ ముదిరాజ్ మారబోయిన మధుసూదన్ ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నవ శృతి అరవింద్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్ బిఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు దండ బోయిన స్వామి యాదవ్ మాజీ సర్పంచ్ గన్నబోయిన సత్యనారాయణ గౌడ్ గ్రామ వార్డు సభ్యులు మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు పంజాల బాల్ రాజుఎలిమినేటి శంకర్ రెడ్డి, జి రవి పంజాల శంకర్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యమైన ప్రసవం

**నూతనకల్, మే 3 (విజన్ ఆంధ్ర):**



ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యమైన ప్రసవం జరుగుతుందని గర్భిణీలు సాధారణ డెలివరీ అయి ఆరోగ్యవంతంగా ఉంటారని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పుల్లూరి రమ్య భర్త ఏకస్వామి శనివారం రాత్రి 11:30 కి పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చి అడ్మిట్ అయినట్లు ఆదివారం ఉదయం 8:45 లకు సాధారణ డెలివరీ చేసినట్లు రమ్య పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చినట్లు శిశువు 2.2 కేజీల బరువుతో ఉండి తల్లి కూతుర్లు ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్యాన్ని పొందినట్లయితే ప్రజలకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొంది ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, హెచ్.ఎస్ చిన్ని,శైలజ, ప్రియాంక,నర్సింగ్ ఆఫీసర్ నాగమణి,ఆశా కార్యకర్త వెంకటమ్మ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో కాంగ్రెస్ ఫ్లెక్సీల చింపివేత

### పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల, మే 03 (విజన్ ఆంధ్ర):** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో బాలా నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపివేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ చర్య బీఆర్ఎస్ పార్టీ నేతల పని అని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్,కాంగ్రెస్ నాయకుడు కంభంపాటి సతీష్ కలిసి చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆధ్యాత్మిక వేడుకల వేళ ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయడం సరికాదని, నేను దళితుడునని కళ్యాణ్ ఉత్సవాలలో పాల్గొనడం వారికి నచ్చక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రోత్బలంతో ఫ్లెక్సీలు ధ్వంసం చేశారు. వారిని గుర్తించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏర్పుల పరమేష్ నాయకులు పందిరి రమేష్ గుండెబోయిన సైదులు,బొబ్బలి రామిరెడ్డి,ఎస్ కే ఇబ్రహీం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**బీబీనగర్, మే 3 (విజన్ ఆంధ్ర):**



భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన గూడూరు గ్రామ నాయకులుతెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భువనగిరి నియోజకవర్గం, గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భువనగిరి మాజీ శాసనసభ్యులు శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి నివాసంలో, గూడూరు గ్రామ మాజీ ఎంపిటిసి తోర్పునూరి స్వప్న రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పార్టీలోకి వచ్చిన నాయకులకు శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి గారు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తొర్రి కిషన్ రావు, మర్రి ప్రకాష్ రెడ్డి, మహమ్మద్ హైమద్, అంకర్ల శేఖర్ ముదిరాజ్, నోముల రాంరెడ్డి, తొర్రి బాలయ్య, తిరుమణి రామకృష్ణ గౌడ్, దుబ్బాక కృష్ణ గౌడ్, మేకల శ్రావణ్ గౌడ్, తొర్రి హరీష్, చింతల పాండు, నరూరి బాలకృష్ణ, గుగులోతు రమేష్, గుగులోతు నరసింహారాజు, దుబ్బాక రామకృష్ణ గౌడ్, పడిగం మనోజ్, గడ్డం సాయి గణేష్ రెడ్డి, కౌడ ప్రభాకర్, జైట్ట వెంకటేష్, బింగి వెంకటేష్, శివకోటి పూర్ణాచారి తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. "కేసీఆర్ గారి నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు, నాయకులు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితమవుతూ, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి నరసింహాచారి, బీఆర్ఎస్ జిల్లా లియువజన విభాగం నాయకులు తొర్రి హరికృష్ణ, సీనియర్ నాయకులు నోముల నరసింహారెడ్డి, మర్రి కర్ణాకర్ రెడ్డి, దంతూరి శ్రీనివాస్ గౌడ్, కొంతం కొండల్ రెడ్డి, కౌడ్ ప్రభాకర్ కురుమ, శివకోటి మాధవాచారి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు తాటిపాముల శ్రీకాంత్, దవాడి మహేష్, బండిరాల వంశీ, మచ్చ ఉమేష్ గౌడ్‌కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవం

**కోదాడ, మే 03(విజన్ ఆంధ్ర):**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. మానవ విలువలతో కూడిన విద్యతో పాటు అత్యాధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు ఆర్జించుకోవాలని, భవిష్యత్తును తీర్చిదిద్దే ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఇంజనీరింగ్ పట్టభద్రులుగా ఎదగడం గర్వకారణమని, ఇదే ఉత్సాహంతో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత ప్రమాణాలతో సాంకేతిక విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కళాశాల స్థాపించబడిందని వివరించారు. అనంతరం పట్టభద్రులకు స్నాతకోత్సవ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# పంట పొలాలకు సోలార్ నిఘా

## దొంగతనాల అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు
## హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు సరికొత్త ప్రయోగం

**గరిడేపల్లి, మే 3 ( విజన్ ఆంధ్ర ):**

పంట పొలాల్లో జరుగుతున్న మోటర్లు, కేబుల్ వైర్లు తదితర వ్యవసాయ పరికరాల దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఈక్రమంలోహుజూర్‌నగర్ సీఐచరమందరాజు ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామ పరిధిలోని కీతవారిగూడెం శివారులో ప్రత్యేక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆదివారం బృందావన్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన కెమెరాలను గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్‌తో కలిసి సీఐ పరిశీలించారు. ఇటీవల ఈ ప్రాంతంలో వ్యవసాయ మోటర్లు, కేబుల్ వైర్లు, ట్రాక్టర్ పరికరాల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సోలార్ ఆధారిత సీసీ కెమెరాలు రాత్రి వేళల్లో కూడా సమర్థవంతంగా పనిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు సీఐ వెల్లడించారు. మోటర్లు, స్టార్టర్లు, ట్రాక్టర్ వీల్స్, గొర్రులు, కల్టివేటర్లు వంటి వ్యవసాయ



పరికరాల భద్రతకు ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. దొంగతనం జరిగే ప్రయత్నం జరిగిన వెంటనే సైరన్ మోగే విధంగా వ్యవస్థను రూపొందించినట్లు వివరించారు. దొంగతనాల భయంతో రైతులు రాత్రివేళ పొలాల వద్ద కాపలా కాయాల్సిన అవసరం ఇకపై తగ్గుతుందని, సాంకేతిక నిఘాతో భద్రత మరింత బలోపేతం అవుతుందని సీఐ పేర్కొన్నారు. పోలీసుల ఈ వినూత్న చర్యపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇతర గ్రామాల్లో కూడా ఇలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

## మిర్యాలగూడ లోని 33 కెవి సబ్ స్టేషన్ లో అగ్నిప్రమాదం

**మిర్యాలగూడ, మేo 3 ( విజన్ ఆంధ్ర) :**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలోని 33 కేవీ సబ్ స్టేషన్‌లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఎండల తీవ్రతకు తోడు ఓవర్ హీట్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఇన్సులేటర్లు ఒక్కసారిగా పేలిపోయాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నుండి మంటలు భారీగాఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో స్పందించడంతో మంటలు ఇతర విభాగాలకు వ్యాపించకుండా అడ్డుకోగలిగారు. ఈ ప్రమాదం కారణంగా స్థానిక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు మరమ్మతు పనులను వేగవంతం చేశారు.

## బొడ్డు బాలకృష్ణకు నివాళులర్పించిన కాటం వెంకటేశం

**చిట్యాల, మే 03 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బొడ్డు బాలకృష్ణ ఇటీవల నోస్లాబ్ ఫార్మా కంపెనీలో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనలో మరణించారు. ఆయన పార్థివ దేహానికి చిట్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి,కార్మికుడికి అండగా నిలబడడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలకృష్ణ మరణం అత్యంత బాధాకరం ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో నకిరేకల్ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రత్యేక చొరవ తో కంపెనీ యాజమాన్యం నుండి ఒక కోటి 50 లక్షల రూపాయల పరిహారాన్ని ఇప్పించడం జరిగింది. ఇదే ఘటనలో గాయపడ్డ కార్మికులకు కూడా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని,వారికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ, చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్,వలిగొండ సత్యనారాయణ,పల్లపు ప్రశాంత్,రొండి నరసింహ,మెట్టు వెంకటేశం,బొడ్డు నరసింహ,బొడ్డు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల, మే 03 (విజన్ ఆంధ్ర);**



గుర్తుకొస్తున్నాయి జ్ఞాపకాలు గుండె లోతుల్లో తచ్చాడుతున్నాయి జ్ఞాపకాలు అన్న చందంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం ఆదివారం పాత జ్ఞాపకాల వేదికైంది. 2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు,సుమారు పాతికేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకే చోట చేరి'ఆత్మీయ సమ్మేళనాన్ని' నిర్వహించుకున్నారు. పాఠశాల గడప తొక్కగానే చిన్ననాటి అల్లరి,తోటి మిత్రులతో గడిపిన క్షణాలు ప్రతి ఒక్కరిలోనూ మళ్ళీ చిగురించాయి. పాత మిత్రులను చూసిన ఆనందంలో కళ్లు చెమర్చగా,ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా తమను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆగయ్య,అమరేందర్రెడ్డి, యాదయ్య, యాదగిరి, పుష్పగిరి,చంద్ర శేఖర్ రావు,రామ్మూర్తి,అంజయ్య, శ్రీరాములు,చంద్రశేఖర్,పూర్వ విద్యార్థులు రాఘవేందర్,మల్లేష్,రాజు, నరసింహ,రమేష్,శివశంకర్ రెడ్డి,కవిత,స్వప్న,అలివేలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్సై చలికంటి నరేష్, పోలీసు సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

గరిడేపల్లి, మే 03 విజన్ ఆంధ్ర:



గరిడేపల్లి మండల పరిధిలోని చిన్న గరకుంట తండాకు చెందిన మలోతు శ్రీను నాయక్ (59) పొలంలోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గరిడేపల్లి పోలీసు అధికారి చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత కొంతకాలంగా తన భార్య భద్రమ్మతో కలిసి మిర్యాలగూడ పట్టణంలో నివసిస్తూ, అప్పుడప్పుడు తండాకు వచ్చి వెళ్తుండేవాడు. గత ఐదేళ్లుగా శ్రీను నాయక్ మానసిక స్థితి సరిగా లేక వింతగా ప్రవర్తిస్తుండేవాడు. ఎవరో తనను పిలుస్తున్నారని, తాను వెళ్తున్నానని చెబుతూ ఉండేవాడు. కుటుంబ సభ్యులు వైద్యశాలకు తీసుకెళ్తామని చెప్పినా వినకుండా అలాగే ఉండేవాడు. శనివారం సాయంత్రం మిర్యాలగూడ నుండి తండాకు వచ్చిన ఆయన, ఆదివారం తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో తన పొలంలోని చెట్టుకు ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని చిన్న కుమారుడు మాలోతు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**బీబీనగర్, మే 3 (విజన్ ఆంధ్ర)**



వెంకిర్యాల గ్రామంలో జరిగిన స్వర్గీయ పొట్న గారి శివ సోదరుడు అయిన పొట్టిన గారి పరమేశ్ వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , సుధాకర్ గౌడ్ , బొక్క జైపాల్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, పిట్టల అశోక్, వెంకిర్యాల గ్రామ ఉపసర్పంచ్ జిలుకపల్లి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు నశబోయిన రఘునాథ్ ,మెరుగు రజిత శివకుమార్ , సోము రమేష్ కురుమ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**శాలిగౌరారం,మే 3 ( విజన్ ఆంధ్ర):**



విద్యార్థి దశలోని జ్ఞాపకాలు అపురూపం అని 2010-2011 సంవత్సరంలో అడ్లూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆదివారం రోజు జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థిదశలోవారు చేసిన తుంటరి పనులను తోటి మిత్రులతో కలిసి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ కు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులైన వెంకటాచారి, సోమయ్య, రామలింగయ్య, అంజయ్య,నల్లగొండ దామోదర్ లను ఘనంగా సన్మానించారు.

## నడిగూడెంలో గాలివాన బీభత్సం.. వడగళ్ల వర్షంతో తీవ్ర నష్టం



**నడిగూడెం, ఏప్రిల్ 3 ( విజన్ ఆంధ్ర ):** నడిగూడెం ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా వీచిన గాలివాన బీభత్సం సృష్టించింది. సుమారు అరగంట పాటు వడగళ్లతో కూడిన భారీ వర్షం కురవడంతో ప్రజాజీవనం అతలాకుతలమైంది. తీవ్ర గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రహదారులపై పెద్దపెద్ద చెట్లు కూలిపోవడంతో రాకపోకలు పూర్తిగా అంతరాయం కలిగాయి. దశాబ్దాల నాటి చెట్లు సైతం కూకటివేళ్లతో నేలకొరిగిన దృశ్యాలు స్థానికులను కలవరపరిచాయి. గాలివాన ధాటికి కొన్ని ఇండ్ల పైకప్పులు ఎగిరిపడగా, ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మామిడి, నిమ్మ తోటలకు తీవ్ర నష్టం వాటిల్లి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రాంతం చీకట్లో మునిగిపోయింది. రహదారులపై పడిన చెట్లను తొలగించేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టారు. ఈ గాలివానతో నడిగూడెం పరిసర ప్రాంతాల్లో సాధారణ జీవనం పూర్తిగా స్థంభించింది.

# మనిషి ఆరోగ్యమే గొప్ప సంపద





**ఉమ్మడి నల్లగొండ బ్యూరో, మే 3 (విజన్ ఆంధ్ర)**
మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శారీరక, మానసిక దృడ త్వం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం , ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో అవంతిక కన్స్ట్రక్షన్స్, ఆరోగ్య హాస్పిటల్స్ సహకారంతో ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం నుండి ఏర్పాటు చేసిన 2 కె, 5కే ,10 కే రన్‌లను జిల్లా ఎస్పి .శరత్‌చంద్ర పవర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ప్రజల ఆరోగ్య విషయమై ఇలాంటి రన్ లు నిర్వహించడం సంతోషమని అన్నారు. త్వరలోనే యోగా దినోత్సవం రానందని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని, అప్పుడే మన పనులు మనం ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్వర్తించుకోగలుగుతామన్నారు. సమాజం లోని ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉండటమే ముఖ్య ఉద్దేశమని, అలాంటి భావనను ప్రజల్లో తీసుకొచ్చేందుకు ఇలాంటి రన్ లు ఉపయోగపడతాయని అన్నారు. వీటివల్ల మనం ఏ పని చేసినా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని, ఆరోగ్యానికి మించిన గొప్ప సంపద మరొకటి లేదని అన్నారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఆరోగ్యం విషయమై 5కే, 10 కే, 2 కె రన్ లు నిర్వహించడం సంతోషమని, ఇటువంటి కార్యక్రమాలు జిల్లాలో మరిన్ని నిర్వహించాలని కోరారు. ప్రతి మనిషి జీవితంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని, రోజువారీ కార్యక్రమంలో దీనిని అలవాటు చేసుకోవాలని, రాష్ట్ర ,జాతీయ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.సొసైటీ ఫర్ తెలంగాణ మగ్గారి శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ బండారు ప్రకాష్, డాక్టర్ పుల్లారావు ,డాక్టర్ రమేష్, అనితా రాణి , డిఎస్పి కొలను. శివరామిరెడ్డి, ఇతర అధికారు లు, ప్రజలు పెద్ద ఎత్తున 10 కే, 5 కే, 2 కే రన్ లో పాల్గొన్నారు . సుమారు వెయ్యి మంది వరకు ఈ రన్ లో పాల్గొన్నారు.

## నోస్ ల్యాబ్ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మేడి హరికృష్ణ

**చిట్యాల, మే 03 (విజన్ ఆంధ్ర)**



:చిట్యాల మండలం బొంగోని చెరువు పరిధిలోని నోస్ రసాయనల్యాబ్‌లో రియాక్టర్ పేలుడు సంభవించి ఒక కార్మికుడు మృతి చెందడం,ఏడుగురు గాయపడటంపై ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా కార్మికుల ప్రాణా లతో ఆడుకుంటున్న యాజమా న్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జనావాసాలకు, పర్యావరణానికి ముప్పు గా మారిన ఈ ల్యాబ్‌ను వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని ప్రభు త్వాన్ని కోరారు.మృతుని కుటుంబానికి భారీ పరిహారం అందించి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్న ఆయన,అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి ల్యాబ్‌లపై తనిఖీలు చేపట్టాలని సూచించారు.

## నీట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మే 3 (విజన్ ఆంధ్ర):**
నల్గొండ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ లు తనిఖీ చేశారు.రామగిరి లోని మహిళా డిగ్రీ కళాశాలలో ని పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ,ఎస్ పి లు సంయుక్తంగా తనిఖీ చేయగా,మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు నీట్ పరీక్షకు చేసిన ఏర్పాట్లు, హాజరైన అభ్యర్థులు, గైర్హాజరైన వారి వివరాలు,తదితర విషయాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సక్రమంగా నిర్వహించేందుకు ఆదేశాలిచ్చారు.

# కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం!

## యువరైతు సెల్ఫీ వీడియో వైరల్

**పెన్ పహాడ్, మే 3( విజన్ ఆంధ్ర )**
అకాల వర్షం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ రైతాంగాన్ని నిలువునా ముంచింది. ముఖ్యంగా పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామంలోని (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దవ్వడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది అని రైతులు విమర్శిస్తున్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయకపోవడం వల్లే తమకు ఈ గతి పట్టిందని రైతులు మండిపడుతున్నారు.

**యువరైతు సెల్ఫీ వీడియో వైరల్**

పిఎసిఎస్ కేంద్రంలో ధాన్యం పోసి ఎదురుచూస్తున్న మండలంలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన ఒక యువ రైతు వర్షానికి ధాన్యం ముద్దాయితున్నది చూసి తట్టుకోలేక సెల్ఫీ వీడియో ద్వారా తన గోడును వెళ్లగక్కాడు. “ నిర్వాహకులు, అధికారులు, పట్టించుకోకపోవడం వల్లే ఈరోజు నా ధాన్యం వర్షార్పణం అయ్యింది. అప్పులు తెచ్చి పండించిన



పంట ఇలా ముద్దవుతుంటే మేమెలా బతకాలి?” అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో జరుగుతున్న జాప్యం వల్లే ఈ భారీ నష్టం వాటిల్లిందని ఆయన వాపోయారు. యువరైతు ఆవేదనకు అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లగారి శ్రీనివాస్

**బీబీనగర్, మే 3 (విజన్ ఆంధ్ర):**



కర్మన్ ఘాట్ ఎస్ వైఎస్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్ గారి బామర్ది వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర హోలియదాసరి సంఘం అధ్యక్షులు టంటం జాంగిర్ బీబీనగర్ బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు మరియు 6 వార్డ్ సభ్యులు దేవరుప్పల పృథ్వీరాజ్ ,12 వార్డ్ సభ్యులు ఆకుల సాయికుమార్ , దేవరకొండ శ్రీనివాస్ , కుశంగల మురళి ముదిరాజ్ ,ఉడుత మహేష్ ,లోకదాస్ ఉప్పలయ్య , ఎర్రంశెట్టి నరేష్ టంటం గణేష్ ,లట్ట సాయి

# వాణిజ్య సిలిండర్ ధర.. దడ

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో, మే 3 (విజన్ ఆంధ్ర):** వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ.993 పెరిగింది. దీనివల్ల జిల్లాలోని వ్యాపారులపై ఎంతో భారం పడుతుంది. పశ్చిమాసియా యుద్ధం సామాన్యుడిపైనా ఎంతో ప్రభావం చూపుతోంది. గత మార్చి నెలలో వాణిజ్య సిలిండర్ ధర రూ.115 పెరగగా, రెండు నెలలైనా గడవక ముందే మళ్లీ భారం మోపారు. వినియోగదారుడి చెంతకు చేరేలోగా డెలివరీ బాయ్స్ మరికొంత వడ్డిస్తున్న సంగతి తెలిసిందే.జిల్లాలో హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, టిఫిన్ సెంటర్లు 2 వేలకు పైగా ఉన్నాయి. ఒక్కో హోటల్‌కు సగటున నెలకు 5 వరకు సిలిండర్లు అవసరం అవుతున్నాయి. దీని ప్రకారం చూస్తే.. నిర్వాహకులపై నెలకు గ్యాస్ భారం రూ.5,000 నుంచి రూ.10 వేల వరకు పడుతోంది. తోపుడు బండ్లపై తినుబండారాలు, మొబైల్ అల్పాహారశాలలు నిర్వహించే వారి ఉపాధిపైనా ధరాభారం ప్రతికూల ప్రభావం చూపుతుంది. వీరంతా టిఫిన్లు, టీల ధరలను పెంచడంతో ప్రజలపైనా భారం పడుతున్నట్లే లెక్క. వాణిజ్య సిలిండర్ల కొరత, ధరల పెంపుతో చిరువ్యాపారులు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారు. సిలిండర్ ధరాభారం తట్టుకోలేక, గృహావసరాల సిలిండర్‌ను బ్లాక్‌లో రూ.2,500కి కొనుగోలు చేసి ఉపాధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల గృహావసరాల సరఫరాపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలి. కృత్రిమ కొరతకు చెక్ పెట్టాలి.
వాణిజ్య ధరాభారం ఇలా.. రెణ్నెల్ల కిందట: రూ. 2,361 తాజా పెంపుతో..: రూ. 3,354 .డెలివరీ ఖర్చుతో: రూ. 3,400, మొత్తం కనెక్షన్లు: 30,500

